## మన్‌సాన్‌పల్లిలో దుర్గామాతకు పూజలు

అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్న నాయకులు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 11 : మండలంలోని మన్‌సాన్‌పల్లిలో దుర్గామాత ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి శనివారం బోనాలు సమర్పించారు. ఆదివారం వనభోజనాలతో ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు దుర్గామాతకు మొక్కులు చెల్లించి పూజలు చేశారు. మాజీ సర్పంచ్ పంజాల తారా శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు చేశారు. ఉత్సవాలకు సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్యగౌడ్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకట్, కలీల్‌బేగం, ఎంపీటీసీ గూడెపు లతాశ్రీతిరుపతిగౌడ్, కోనేటి స్వామి, ముశిని రాజుగౌడ్, బందారపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో వాసవీమాతకు పూజలు

పాలకుర్తి : అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

జీడికల్‌లో ఆలయంలో వాసవీక్లబ్ సభ్యులు

పాలకుర్తి, ఫిబ్రవరి 11: వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ఓంకారేశ్వరస్వామి సన్నిధిలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదివారం నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి ఒడి బియ్యం సమర్పించారు. అర్చకుడు గంగు రాఘు ఆధ్వర్యంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు చారగొండ్ల సదానందం, పట్టణ అధ్యక్షుడు బోనగిరి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగమళ్ల సోమేశ్వర్, తమ్మి కృష్ణమూర్తి, మాధంశెట్టి భాస్కర్, చిదర సంతోష్, గజ్జి సంతోష్‌కుమార్, రాపాక హరీశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

**జీడికల్‌లో పూజలు..**

లింగాలఘనపురం : ఆర్యవైశ్యసంఘం, వాసవీక్లబ్ ఇంటర్ నేషనల్ సభ్యులు ఆదివారం జీడికల్ ఆలయంలో వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలోని ధ్వజస్థంభం వద్ద వాసవీమాత చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు భార్గవాచార్యులు, మురళీకృష్ణ మాచార్యులు పూజ లు నిర్వహించారు. జనగామ వాసవీక్లబ్ అధ్యక్షుడు దారం అశోక్, ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ, కార్యదర్శి అనంతరాములు, కోశాధికారి శ్రీధర్, ఆలయ సిబ్బంది కేకే రాములు, భరత్‌కుమార్, మల్లేశం పాల్గొన్నారు.

## 'భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి'

భూమి పత్రాలను చూపుతున్న బాధిత రైతు ఎల్లయ్య

రఘునాథపల్లి, ఫిబ్రవరి 11: తాము సాగు చేస్తున్న వ్యవసాయ భూమి పొరుగున ఉన్న కొందరు అక్రమంగా పట్టా చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధిత రైతు ఆవేదన చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని గోవర్ధనరిగి గోపాలస్వామి గుట్ట సమీపంలోని 227 సర్వే నంబర్‌లో ముసిపట్ల ఎల్లయ్యకు రెండు ఎకరాలు, చిలువేరు రేణుకకు 30 గుంటల భూమి ఉంది. తమ భూమిని ఇదే గ్రామానికి చెందిన వల్లెపు గట్టయ్య, వల్లెపు మల్లయ్య, వల్లెపు ఆగయ్య, వల్లెపు కిష్టయ్య అక్రమంగా పట్టా చేసుకున్నారని బాధిత రైతు ఎల్లయ్య ఆరోపించాడు. దీనిపై ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నారని ఆయన వాపోయాడు. చిలువేరు రేణుక భూమిలో వరిని ధ్వంసం చేశారని విలపించారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి భూకబ్జాదారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

గృహజ్యోతి పథకానికి వివరాలు సేకరిస్తున్న అధికారులు


పట్టభద్రుల ఓటరు నమోదుపై అధికారుల పరిశీలన

# క్షేత్రస్థాయి సర్వేలో అధికారులు

**ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్**

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 11 : 'ప్రజాపాలన'లో ఆరు గ్యారెంటీల కోసం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో లబ్ధిదారుల ఎంపికపై అధికారులు పరిశీలిస్తూ ఆన్‌లైన్ చేస్తున్నారు. మరోవైపు మహాలక్ష్మి పథకంలో రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంలో తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే విషయమై సర్వే చేస్తున్నారు. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ మేరకు ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. కరెంట్ మీటర్ నంబర్, రసీదులు, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్ సేకరించి ఆన్‌లైన్ చేస్తున్నారు. మరో వైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలు సేకరిస్తున్నారు. డిగ్రీ సర్టిఫికెట్, ఓటర్ కార్డు, ఆధార్ కార్డులను పరిశీలిస్తున్నారు.

మొత్తంగా ప్రభుత్వ అధికారులు సర్వేలతో సతమతమతూ సర్కారు ఇచ్చిన గడువులో పూర్తి చేసేందుకు నానా తంటాలు పడుతున్నారు. మండలంలో మహాలక్ష్మి పథకంలో సబ్సిడీ వంటగ్యాస్ సిలిండర్లకు 4,976 దరఖాస్తులు అందాయి. వీటి ఆధారంగా రోజుకు ఐదు టీమ్‌లు ఆన్‌లైన్ చేస్తున్నాయి. ఇప్పటి వరకు 90 శాతం సర్వే పూర్తయింది. గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం స్టేషన్ ఘన్‌పూర్ సెక్షన్ పరిధిలోని 12 గ్రామాల్లో 6,410 మంది వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు 2200 మంది దరఖాస్తులు వచ్చాయి. వీటికి సంబంధించిన సర్టిఫికెట్లను పరిశీలిస్తూ ఈ నెల 15 వరకు సర్వే పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.


హాసినికి బహుమతి అందిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

## యోగ, సూర్య నమస్కారాల్లో ప్రతిభ

**ఆలింపూర్‌కు చెందిన తండ్రి, కూతుళ్లకు బహుమతులు**

బచ్చన్నపేట, ఫిబ్రవరి 11 : మండలంలోని ఆలింపూర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంతపురి గణేశ్, ఆయన కూతురు హాసిని యోగ నమస్కారాల్లో రాష్ట్ర స్థాయిలో బంగారు పథకం సాధించారు. వ్యాసమహర్షి యోగా సొసైటీ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో 400 మందికి పైగా పాల్గొన్నారు. ఇందులో గణేశ్‌తో పాటు ఆయన కుమార్తె హాసిని 661 సూర్య నమస్కారాల్లోఅత్యుత్తమ ప్రతిభ కనబర్చి మహిళా విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతితోపాటు రూ. 5 వేల నగదు అందుకున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా హాసినిని గ్రామస్తులతోపాటు ఎంపీటీసీ మసూద్, కాంగ్రెస్ నాయకులు జ్యోతి భాస్కర్ అభినందించారు.

## శ్రీపతిపల్లిలో జాతర పనులు వేగవంతం

జాతర ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి

చిల్పూరు,ఫిబ్రవరి 11 : మండలంలోని శ్రీపతిపల్లిలో ఈ నెల 21నుంచి 24వ తేదీ వరకు జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర కోసం చేపట్టిన అభివృద్ధి పనులను జాతర కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. భక్తుల కోసం తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతరకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నందున తాగునీరు, వసతి కల్పిస్తామని మనోజ్‌రెడ్డి వివరించారు. జాతర ఈవో వంశీ మాట్లాడుతూ రెండేళ్లకోసారి జరిగే జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని, ఈసారి మరింత పెరుగుతారని భావిస్తున్నట్లు తెలిపారు. జాతర ప్రదేశాన్ని చదును చేస్తున్నామని, ఆలయానికి రంగులు వేయడంతోపాటు తాగునీటి పైపులైన్‌కు మరమ్మతు పనులు చేపట్టామన్నారు. ఆలయానికి పెయింట్‌ను దాత బాపిరాజు అందజేశారు. అనంతరం స్థానిక ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ జాతర ప్రదేశాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శి రంగు రమేశ్‌గౌడ్, మోతె అనిల్, కోశాధికారి పులి సంపత్, కేశిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కార్యదర్శులు మోతె మహేశ్, గుగులోత్ దేవేందర్, సంయుక్త కార్యదర్శి గాలి రాజు, నరాల పోతరాజు, ముఖ్య సలహాదారులు గుగులోత్ రాజు, లోడెం అశోక్ పాల్గొన్నారు.

## అమ్మానాన్నలే దైవాలుగా..

- తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విగ్రహాల ఆవిష్కరణ
- శ్రీపతిపల్లిలో ఆదర్శంగా నిలిచిన తనయుడు


తల్లిదండ్రుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్న కనకయ్య

చిల్పూరు, ఫిబ్రవరి 11 : కనిపించిన తల్లిదండ్రులను దైవాలుగా భావించిన తనయుడు వారి జ్ఞాపకార్థం విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేస్తూ ఆదర్శంగా నిలిచాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని శ్రీపతిపల్లికి చెందిన మధుగాని మల్లమ్మ-వెంకటయ్య దంపతులకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. చిన్న కుమారుడు కనకయ్య హైదరాబాద్‌లో బిల్డర్‌గా పనిచేస్తుంటాడు. వెంకటయ్య 14-1-1994లో, మల్లమ్మ 26-8-2007 అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శ్రీపతిపల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మల్లమ్మ, వెంకటయ్య విగ్రహాలను ప్రతిష్ఠించి ఆదివారం ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా మధుగాని కనుకయ్య మాట్లాడుతూ తల్లిదండ్రుల కోసం ఇల్లు కట్టించి వ్యవసాయ క్షేత్రంలో విగ్రహాలను ఏర్పాటు చేశానన్నారు. గ్రామస్తులకు అన్నదానం చేశానని ఆయన తెలిపారు. కనకయ్య కనకతార దంపతులతోపాటు కుమారు లు బిక్కయాదవ్, కోడలు జ్యోతి, ధన్‌రాజ్‌యాదవ్ పాల్గొన్నారు.

## పచ్చదనం, పారిశుధ్యంలో కొడవటూరు భేష్

**కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛత సమాచార్ మ్యాగజైన్‌లో ప్రత్యేక కథనం**

Kodavatoor, Telangana has transformed into a Model ODF Plus GP

Kodavatoor Gram Panchayat (GP), once grappling with sanitation challenges, is now a Model ODF Plus GP under Swachh Bharat Mission Grameen Phase-II. Achieving ODF status in Phase I, the GP, guided by Sarpanch Sri Gangam Satheesh Reddy, implemented solid and liquid waste management, banned single-use plastic, and addressed faecal sludge management.

Solid Waste Management includes a dumping yard, tractor for waste management, and recycling initiatives. Liquid Waste Management focuses on greywater disposal, with household and community soak pits. Faecal Sludge Management involves an agreement with a nearby municipality, displayed contacts for desludging services. The Village Water and Sanitation Committee organizes awareness meetings, while institutions in the GP manage waste effectively.

Menstrual Hygiene Management awareness, a goat and sheep shed complex, and overall cleanliness has not only garnered attention from neighbouring villages but also led to a significant decrease in water and vector-borne diseases.

To read more, Click here

కొడవటూరుపై స్వచ్ఛతసమాచార్ మ్యాగజైన్‌లో ప్రచురితమైన ప్రత్యేక కథనం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 11 : ఒకప్పుడు పారిశుధ్య సమస్యతో దుర్భరంగా మారిన గ్రామం నేడు స్వచ్ఛభారత్ మిషన్‌లో రాష్ట్రంలోనే ఓడీఎఫ్ ప్లస్‌గా నిలిచింది. పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంలో ఆదర్శవంతమైంది. కమ్యూనిటీ కంపోస్టు పిట్‌లను ఏర్పాటు చేయడంలో, వ్యర్థాల సేకరణ, డంప్ యార్డుకు తరలించేందుకు వాహన కొనుగోలు, కమ్యూనిటీ సోక్‌పిట్లు, డ్రైనేజీ నిర్మాణంలో గ్రామపంచాయతీ నాణ్యత పాటించింది. తద్వారా స్వచ్ఛభారత్ మిషన్ - జి ఫేజ్‌లో ముందుంది. నాటి సర్పంచ్ గంగం సతీశ్‌రెడ్డి నేతృత్వంలో ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి బహిరంగ మలవిసర్జనను నివారించారు. ప్రజాప్రతినిధులు, అధికారు ల కృషితో 2018లో కొడవటూరు ఓడీఎఫ్‌గా ఎంపికైంది. పరిశుభ్రతకు ఎంతగానో ప్రాధాన్యమిస్తూ ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించడంలో విజయవంతమైంది. దీంతో జిల్లాలోనేగాక రాష్ట్రంలోనే కొడవటూరు ఆదర్శంగా నిలిచింది. నర్సరీ, డంపింగ్‌యార్డు, క్రీడా ప్రాంగణంలో మొక్కల పెంపకంలో ప్రాధాన్యం ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. గ్రామంలో 402 గృహలుండగా, వీటిలో మ్యాజిక్ సోక్‌పిట్లు ఉన్నాయి. గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం అమలు జరుగుతున్నది. దీంతో గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడింది. ఈ నేపథ్యంలో కొడవటూరుపై కేంద్ర ప్రభుత్వం ప్రచురించిన స్వచ్ఛతసమాచార్ మ్యాగజైన్‌లో ప్రత్యేక ఆర్టికల్ రాయడం విశేషమని మాజీ సర్పంచ్ సతీశ్‌రెడ్డిని స్థానికులు అభినందించారు.

నర్సింగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బెంచీలు

## సిమెంటు బెంచీల బహూకరణ

కొడకండ్ల, ఫిబ్రవరి 11 : మండలంలోని నర్సింగాపురానికి ఇదే గ్రామానికి చెందిన నూనెముంతల బాలరాజు జ్ఞాపకార్థం వారి మనుమడు రావుల సత్యనారాయణ 10సిమెంటు బెంచీలను ఆదివారం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల నాయకుడు దేశగాని సతీశ్, కప్పల లింగయ్య, దండెంపల్లి సోమయ్య, కప్పల నాగయ్య, కప్పల రంగయ్య, నూనెముంతల యాకన్న పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

## సన్నూరు ఆలయాన్ని పరిశీలించిన ఎర్రబెల్లి

వర్ధన్నపేట, ఫిబ్రవరి 11: రాయపర్తి మండలం సన్నూరు వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం పరిశీలించారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో చేపట్టిన పనులను దయాకర్‌రావు పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ సర్కారు ఆలయాలను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మధు, సంతోష్‌గౌడ్, అష్రఫ్ పాషా, ఎంపీటీసీ గోవిందర్‌నాయక్, సారయ్య, ఎల్లయ్య, జగన్, రవి ఉన్నారు.

## మేడారం భక్తులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

కాజీపేట, ఫిబ్రవరి 11 : మేడారం భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్-2 డిపో మేనేజర్ సురేశ్ అన్నారు. కాజీపేట రైల్వే స్టేడియంలో తాత్కాలిక బస్టాండ్‌లో ఏర్పాటు పనులకు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాత్కాలిక బస్టాండ్‌లో నాలుగు క్యూలైన్లు, కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా మరుగుదొడ్లు, డ్రింకింగ్ వాటర్, విచారణ కౌంటర్లు, మెడికల్ క్యాంపు, రైల్వే స్టేషన్‌ల్లో దిగిన భక్తులకు సూచన బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భాస్కర్, ప్యాసింజర్ గైడ్ రవీందర్ పాల్గొన్నారు.

## సంస్కృతీసంప్రదాయాలను పరిరక్షించాలి

భగవద్గీతపై ప్రచారం చేస్తున్న నిర్వాహకులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 11: భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతోపాటు ఆధ్యాత్మికతను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఇందూ జ్ఞాన ప్రచారకులు అన్నారు. మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో ఆదివారం ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల సారాంశాన్ని ఇంటింటా ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ దేవాలయాల రహస్యాలను, మన సంప్రదాయ పండుగల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, చేర్యాల, జనగామ, తొర్రూరు మండలాల బాధ్యులు దేవేందర్, శ్రీనాథ్, పంచాక్షరి, సుధాకర్, భాస్కర్, రాము, శంకర్, లక్ష్మీనారాయణ, సాయిరాం, అశోక్, ఉపేందర్, లింగస్వామి, కోటి, ప్రసాద్ పాల్గొన్నారు.

## వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ


వృద్ధ శరణాలయంలో బీఆర్ఎస్ నాయకుడు ఏల సుందర్

దేవరుప్పుల, ఫిబ్రవరి 11: మండలంలోని సీతారాంపురం ప్రేమసదనం అనాథ వృద్ధ శరణాలయంలో ఆదివారం వృద్ధులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల నాయకుడు ఏల సుందర్ జన్మదిన వేడుకలను పురుస్కరించుకుని వీటిని అందజేశారు. ఏల సుందర్, మంజులత దంపతులు కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు సంబంధించిన బీపీ, షుగర్ మాత్రలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుల సామ్రాట్, జోగు ప్రదీప్, నీరటి కుమార్, బాసిపాక ఎల్లేశ్ పాల్గొన్నారు.

## జానపద కళలను పరిరక్షించాలి

గడ్డం సమ్మయ్యను సత్కరిస్తున్న నర్సింగరావు

రఘునాథపల్లి, ఫిబ్రవరి 11: జానపద కళలలను పరిరక్షించాలని, వీటిని కొనసాగించేలా కళాకారులు కృషి చేయాలని మండలంలోని ఇబ్రహీంపూర్‌కు చెందిన సామాజికవేత్త గ్యార నర్సింగరావు అన్నారు. దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లికి చెందిన చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం ఆయన సమ్మయ్యను సత్కరించారు. నర్సింగరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా యక్షగాన కళలో రాణిస్తున్న సమ్మయ్యను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం హర్షణీయమన్నారు. సమ్మయ్యను ప్రతి కళాకారుడు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు.

## యువత ఉపాధి అవకాశాలు ఎంచుకోవాలి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 11 : యువత స్వశక్తితో ఉపాధి అవకాశాలు ఎంచుకుని ముందుకెళ్లాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆలేరు రోడ్డులో గంధమల్ల నరేందర్ ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణం రాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనుకయ్యగౌడ్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్, అనిల్‌రెడ్డి, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం

పాలకుర్తిలో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులతో ఝాన్సీరెడ్డి

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 11: గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. అదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె మాట్లాడారు. నిరుపేదలకు వైద్య సేవలను ఉచితంగా అందించాలని దవాఖానల యాజమాన్యాలను కోరారు. అనంతరం చీమలబావి తండాలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఝాన్సీరెడ్డి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అతిథులుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దవాఖాన అధినేత ఆవిరినేని ఆపర్త, రణధీర్‌రావు, డాక్టర్ మాచర్ల భిక్షపతి, టీ-పీసీసీ మాజీ సభ్యుడు గంగు కృష్ణమూర్తి, సర్పంచ్ నకిర్త యాకయ్య, ఎంపీటీసీ మాటూరి యాకయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమార్, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ మాజీ చైర్మన్ అడ్డూరి రవీందర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి బైరి భార్గవ్, జలగం కుమార్, గాదె పాక భాస్కర్, కమ్మగాని నాగయ్య, పోగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వానరాల నియంత్రణకు రైతుల పాట్లు

**పంటలను కాపాడుకునేందుకు చింపాంజీ వేషధారణతో వినూత్న ప్రయోగం**

మక్కజొన్న చేను వద్ద చింపాంజీ మాస్క్‌తో రైతు తిరుపతి

చిల్పూరు, ఫిబ్రవరి 11 : పంటలను రక్షించుకునేందుకు రైతులు నానా పాట్లు పడుతున్నారు. మండలంలోని కృష్ణాజిగూడెంలో మక్కజొన్న, వరి పంటలను వానరాలు ధ్వంసం చేస్తుండడంతో వీటి నివారణకు రైతులు సరికొత్త ప్రయోగాలు చేస్తున్నారు. రైతు వల్లాల తిరుపతి వినూత్న రీతిలో చింపాంజీ రూపంలో మాస్క్ ధరించి మైకుతో వింత శబ్దాలు చేస్తుండడంతో కోతులు అటువైపు రావడం లేదు. కొన్నిసార్లు పులి, కుక్కను పోలిన మాస్క్‌లు ధరించి చేన్లలో కొద్దిసేపు ఉంటున్నాడు. దీంతో కోతులు పంటల వద్దకు రావడం లేదు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOANS
★వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618.
NTW-5689

వ్యవసాయ భూమి అమ్మబడును
★12ఎ॥ తరి పొలము, 10ఎ॥ రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం॥, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323212

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

PLOT FOR SALE
★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323213

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED
jobs Apply Now!
WANTED HOSPITAL STAFF
★GNM నర్సులు, Lab Technicians అనుభవం గలవారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm
NTW-0344

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565